ప్రజాశక్తి
బుధవారం 6 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న దామచర్ల

ప్రజలు మెచ్చేలా పనిచేయాలి

- ప్రతి ఇంటి సమాచారం సేకరించాలి
- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వెల్లడి

8లో

సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

ఉపాధిలో రూ.5 కోట్ల నిధులు స్వాహా

సామాజిక తనిఖీలో అధికారుల వెల్లడి

మెయిన్ 6లో

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి

జిల్లా అభివృద్ధికి

సమన్వయంతో సమిష్టి కృషి

- పర్యాటక కేంద్రంగా సూర్యలంక బీచ్
- ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అన్ని రంగాలలో జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివద్ధి పట్టాలపై బాపట్ల పయనిస్తుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్ధసారథి తెలిపారు. జిల్లా అభివద్ధి సమీక్షా కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. సమావేశంలో జిల్లా అభివద్ధిపై ప్రజాప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం డిఆర్‌సి సమావేశంలో చర్చించిన అంశాలపై పార్ధసారథి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్రం అభివద్ధిలో పయనిస్తుందన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి రెండు స్థానాల్లో ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశేషంగా కషి చేస్తున్నారన్నారు. సీఎం ఆశయాలు, ఆలోచనలకు తగినట్టుగా మనం పని చేస్తే బాపట్ల జిల్లా అభివద్ధి దిశగా పయనిస్తుందన్నారు. బాపట్ల జిల్లాకు 95 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉందని, పర్యాటకంగా వివిధ ప్రాజెక్టులతో అభివద్ధి చేయగలిగితే అన్ని రంగాలలో రాణించగలమన్నారు. గోవాలో ఏమీ లేకపోయినప్పటికీ పర్యాటక ప్రాంతంగా ప్రాచుర్యం పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ, సూర్యలంక బీచ్ పర్యాటక కేంద్రంగా మారనుందన్నారు. బీచ్ అభివద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి నివేదిస్తే తక్షణమే అమలులోకి తెస్తామన్నారు. ముఖ్యంగా సర్వీస్ సెక్టార్‌లోనే యువతకు అత్యధికంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. జలవనరులు అందుబాటులో ఉన్న బాపట్లలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ నూతన విధానాలు తోడైతే పారిశ్రామిక రంగం అభివృద్ధి జరుగుతుందన్నారు. బాపట్ల 3లో

'కూటమి' పాలనలో

అసలేం జరుగుతోంది.?

- ఎమ్మెల్యేల మాట అధికారులు వినడం లేదా?
- ఇంకా మెరుగుపడని పరిపాలనా సమన్వయం
- ఇన్‌ఛార్జి మంత్రి వద్ద ఇదే గోడు..
- అధికారులకు స్పష్టత.!

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కూటమి పాలనలో ఏం జరుగుతోందన్న చర్చ మొదలైంది. అధికారులకు, ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయం ఉందా? పాలనపై పట్టు సాధించారా? కూటమి మార్క్ పాలన సాగుతోందా? లేదా? అధికారులు ఎమ్మెల్యేలను గౌరవించి వారి అభిప్రాయాల ప్రకారమే నిర్ణయాలు తీసుకుంటున్నారా? అన్నది ఇప్పుడు సాగుతోన్న చర్చ. ఇపుడిప్పుడే సూపర్‌సిక్స్ హామీల అమలు దశలో ప్రభుత్వం ఉంది. ఒక వైపు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు కూటమిలో సెగలు పుట్టిస్తున్నాయి. మరో వైపు పాలకపక్ష ఎమ్మెల్యేలూ ఎక్కడో తెలియని అసంతృప్తిలోనూ ఉన్నట్లు కనిపిస్తోంది. బయట పడకపోయినా సందర్భానుచితంగా ఏదో తరహాలో తమ అభిప్రాయాలను అంతర్లీనంగా వెల్లడిస్తున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జిల్లాకు వచ్చాక ఇది మరింత స్పష్టంగా కనిపిస్తోంది. అధికారులు ఆశించిన స్థాయిలో తమ మాట వినడం లేదన్న ఆవేదనను ఇన్‌ఛార్జి మంత్రి ఆనం ఎదుట వెలిబుచ్చినట్లు సమాచారం. దీనికి ఆయన ఏ ఉపదేశం చేశారు? భవిష్యత్‌లో పాలనా పరమైన సమన్వయం పెరుగుతుందా? లేదా? అన్నదీ చూడాల్సి ఉంది. వాస్తవానికి పాలనలో ఇంకా పట్టు రాలేదు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయం కనిపించడం లేదు. దీంతో పనుల్లోనూ జాప్యం కనిపిస్తోంది. పాలన వేగంగా లేదనే చర్చ వినిపిస్తోంది. మొన్నటివరకూ ఇప్పుడే కదా అధికారంలోకి వచ్చిందనే మాటలు వినిపించారు. రానురానూ అవి కూడా పోయాయి. ఏం జరుగుతుందనే దానిపై విశ్లేషకులు దృష్టి సారించారు. నాలుగు నెలలు దాటినా ఆశించినంత ఫలితం కనిపించడం లేదంటున్నారు. కారణం బదిలీల్లో జరిగిన జాప్యమే.. ఇప్పటికీ యంత్రాంగం ప్రక్షాళన కాలేదు. జిల్లా స్థాయిలో ఎక్కువ శాతం మారినా క్షేత్రస్థాయిలో పూర్తిగా మార్పులు జరగలేదు. జరిగిన చోట్ల కూడా గతంలో వైసిపికి అనుకూలంగా ఉన్నవారే ఇప్పుడు స్థానాలు మారారని చెబుతున్నారు. వారిపై ఆరా తీసిన ప్రజాప్రతినిధులు వైసిపికి అనుకూలంగా ఉన్నారని, ఇప్పుడు పనులు చేయడం లేదనే అసంతృప్తిలో ఉన్నారు. ఈ సారి ఎందుకో గానీ బదిలీల విషయంలోనే ప్రభుత్వ పెద్దలకూ, జిల్లా నేతలకూ మధ్య సమన్వయం లోపించింది. అక్కడ నుంచే పాలనపై ప్రభావం పడింది. కలెక్టర్, ఎస్పీల బదిలీల తర్వాత జిల్లా అధికారుల విషయంలో 3లో

కారుమూరి నాగేశ్వరరావు, చెవిరెడ్డి, బూచేపల్లిని సత్కరిస్తున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

ప్రజాసమస్యల పరిష్కారంలో

ప్రభుత్వం విఫలం

- వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు విమర్శ
- నియోజకవర్గ నేతలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహణ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్రంలో ప్రజాసమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం జిల్లాకు వచ్చిన ఆయన ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో వైసిపి నియోజకవర్గ నేతలు, ముఖ్య నాయకులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్రం రావణకాష్టంలా తయారైందన్నారు. ప్రజా సమస్యలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలేవీ నెరవేర్చడం లేదని, సూపర్‌సిక్స్ ఎటు పోయిందో అర్థం కావడం లేదని తెలిపారు. నడిరోడ్డు మీద దాడులు, మహిళలు, చిన్నారుల మీద అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని తెలిపారు. పోలీసు వ్యవస్థలో ఉన్నతస్థాయి పోస్టులను సైతం ప్రభుత్వం భర్తీ చేయకుండా తాత్సారం చేస్తుందన్నారు. మద్యం ఏరులై పారుతోందని, బెల్ట్‌షాపులు వీధివీధికీ వచ్చాయని తెలిపారు. దీన్ని కట్టడి చేయాల్సిన ఎస్ఈబి లాంటి వ్యవస్థను కూటమి ప్రభుత్వం ఎత్తేసిందన్నారు. తల్లికి వందనం లేదని, నాన్నకి ఇంధనం 3లో

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No: 547/2023
O.S.No: 508/2022

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వర్లపర్ల బ్రాంచ్ రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్..... పిటిషనర్

Vs

మౌలాలి కౌలు రైతు జాయింట్ లైబులిటి గ్రూప్, రామకూరు రిప్రజెంటెడ్ బై ఇట్స్ మెంబర్స్ ..... రెస్పాండెంట్స్

To

R8) నూకవరపు శివలీల W/o సురేష్, కమ్మవారివీధి, రామకూరు (గ్రామం), జె.పంగులూరు (మండలం), బాపట్ల జిల్లా.

పై దావాలో చనిపోయిన ఐదవ ప్రతివాదికి వారసులను చేర్చమని నీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా 10-12-2024 తేదికి వేసి యున్నారు. ఆరోజు ఉదయం 10.30 ని.లకు నీవు స్వయముగా గానీ, ప్లీడర్ ద్వారా గానీ హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు. లేనియెడల నీ పరోక్షమందు పిటిషన్ తీర్మానించబడునని తెలియ పరచడం అయినది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి:
23-10-2024.

కరి రామకృష్ణారావు
బి.ఏ.,ఎల్.ఎల్.బి.,
పిటిషనర్ తరుపు అద్వకేట్, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No : 25/2015

వాకా ప్రియాంక ....వాది

Vs

1. వాకా రమణారెడ్డి (died) & ఇతరులకు ..... ప్రతివాదులు

ప్రకటన.

టు: 3వ ప్రతివాది వాకా వెంకారెడ్డి S/o వేంకటేశ్వరరెడ్డి, బొడ్డువానిపాలెం (గ్రామం) కోరిశపాడు (మండలం), బాపట్ల జిల్లా.

వాది మీ పై దాఖలు చేసిన పై దావాలో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికి వాటిని మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు ఈ ప్రకటన ద్వారా సమన్లును కోర్టువారు జారీ చేసి మీహాజరు నిమిత్తం ఈ దావానును తేది:18-11-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారా గాని హాజరై పై దావాలో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై దావాను ను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియజేయడమయినది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు
అద్దంకి.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 169/2024

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, వైఎస్సార్ సర్కిల్ గిద్దలూరు బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ గిద్దలూరు ..వాది

వర్సస్

1.బూజునూరి రామమోహన్ రెడ్డి
2.కేతిరెడ్డి రంగారెడ్డి .. ప్రతివాదులు

టు,
2వ ప్రతివాది చిరునామా
కేతిరెడ్డి రంగారెడ్డి తండ్రి రంగారెడ్డి, ద్వారకచర్ల గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 07-11-2024న ఉదయం గం.10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీపరోక్షమున తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

వాయిదా తేదీ: 07-11-2024
స్థలం : గిద్దలూరు

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
వాది తరుపు అద్వకేట్,
గిద్దలూరు.
సెల్ నెం : **9948897433**

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No : 01/2022
IN
O.S. No: 367/2018

(సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ...నర్సరావు పేట)

మాగులూరి రమణారెడ్డి ...డి.హెచ్.ఆర్

Vs.

చల్లగుండ్ల శివశంకరరావు ...జె.డి.ఆర్

ప్రకటన.

To:
చల్లగుండ్ల శివశంకరరావు S/o నారాయణస్వామి కొప్పెరపాలెం గ్రామము, బల్లికురవ (మండలం,) (ప్రకాశం జిల్లా) ప్రస్తుతం బాపట్ల(జిల్లా.)

డి.హెచ్.ఆర్ మీ పైదాఖలు చేసిన పై నెంబరు E.P. లో లో మీకు ఎన్నిసార్లు సి.పి.సి ఆర్డర్ -21 రూల్-66 సేల్ నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు నోటీసులు ను ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ E.P.ను తేది. 25-11-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగా గాని వకీలు ద్వారాగాని హాజరై పై E.Pలో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని యెడల పై E.P ను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియ జేయడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు.
అద్దంకి

జనరల్ నోటీసు

మహారాజశ్రీ రేపల్లె సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

బిట్వీన్:
1.సోమిశెట్టి బసవ పూర్ణయ్య
2.సోమిశెట్టి నందిని
3.కొండు శివ నాగ మల్లేశ్వరి ....పిటీషర్లు

మరియు

నిల్ ....రెస్పాండెంట్లు

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన కోర్టులో 1,2,3 పిటీషర్లకు అమ్మమ్మ గారైన తిరుమలశెట్టి భాగ్యలక్ష్మి గారు ది.01-03-2023న ఇంటెస్టేట్ గా మరణించినందున, సదరు తిరుమలశెట్టి భాగ్యలక్ష్మి గారికి చెందిన రేపల్లె హెడ్ పోస్టు ఆఫీస్ నందు ఉన్నటువంటి S.B.Account A/c.No.4451168326,R.D..Account A/c.No.4459236164,K.V.P.Account A/c.No.4462225537,K.V.P.Account A/c.No.4463515088,K.V.P.Account A/c.No.4464849885,K.V.P.Account A/c.No.4465959774 ల నందు ఉన్నటువంటి మొత్తమును పొందుటకు వారసత్వ ధ్రువీకరణ పత్రమును ఇప్పించవలసినదిగా కోరుతూ పై కోర్టులో S.O.P.NO.7/2024 రున పిటిషను ను దాఖలు చేసుకొనియున్నారు. కావున పై విషయమై ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నయడల ది.19-11-2024 వ తేదీన ఉదయం 10.30 ని, లగాయతు పై కోర్టు వారి ఎదుట హాజరై వారి ఆక్షేపణలు తెలుపుకోవలెను లేనియాడలా పరోక్షమందు పై నెంబరు పెటిషనును విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది. శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము జారీ చేయటమైనది.

వాయిదా: 19-11-2024

ఆరెపల్లి మధుసూదన రావు
అద్వకేట్, రేపల్లె.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని వెలుగు వివోఏలకు ఎంపీడీవో వసంత్ రావు నాయక్ ఆదేశించారు. ఉల్లాస్ కార్యక్రమంపై మండల స్థాయి కమిటీ సమావేశం పుల్లలచెరువు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో వసంత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం లక్ష్యాలన్నారు. వృత్తి నైపుణ్య అభివృద్ధి, ప్రాథమిక విద్య, సమానత్వాన్ని అందించటంతో పాటు సంపూర్ణ వయోజన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం ఉల్లాస్ పథకం లక్ష్యాలని వివరించారు. గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల వెంకటయ్య, ఎపిఏం వెంకటయ్య, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్ వైజర్, సీసీలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - బేస్తవారిపేట

మండలంలోని అక్కపల్లె గ్రామంలో బెల్ట్ దుకాణంపై ఎస్ఐ రవీంద్రారెడ్డి దాడి చేసి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిర్వాహకులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే వ్యక్తుల సమాచారం తమకు తెలియజేయాలన్నారు

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE
A.R.C. No. 53 / 2022

Between :-
Kapil Chits (Kosta) Pvt. Ltd.,
Chirala Branch, Rep. By it's Asst Divisional Manager,
.....Disputant

And

Chunduri Ananth Kumar & Others
....Opponents

Notice to Opponents 1 to 5

1) Chunduri Ananth Kumar, S/o Venkata Krishna Rao, aged about 28 years,Occ: Sales Executive, Prith Vijay Associates, R/OH. No:18-9-59, Banda vari Street, Chirala, Prakasam (Dist). *(Opponent-1)*

2) Ala Ramesh Babu, S/o Somaiah, aged about 40 years, Occ : Propriter, Prith Vijay Associates, R/O D.No: 24-14-14, Near Ramalayam, Ganji Palem, Chirala, Prakasam (Dist). *(Opponent-2)*

3) Nagulla Srinivasa Rao, S/o Venkata Ramaiah, aged about 39 years, Occ: Police Constable, Medarmetla Police Station, R/O Flot No: 201,VRK Residency,Near Gollapalem Water Tank, Chirala, Prakasam (Dist). *(Opponent-3)*

4) Koppolu Chiranjeevi, S/o Lakshmi Narasaiah, aged about 38 years, Occ : Propriter, Jai Bhavani Tiffin Catering, R/O D.No: 1-24-5/A, Near Jalamma Chettu, Vykunta puram, Chirala, Prakasam (dist). *(Opponent-4)*

5) Chunduri Venkata Krishna Rao, S/O Chalamaiah, aged about 48 years,Nominal Surity, R/O D.No:18-9-59, Banda vari Street, Chirala, Prakasam (Dist). *(Opponent-4)*

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 22-11-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on 22-11-2024 at 10-30 A.M. in person, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date : 22-11-2024
M/S KAPIL CHITS KOSTA PVT. LTD.
Rep. Asst Divisional Manager.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: ONGOLE
A.R.C. No.52 /2022

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Ongole Branch, Rep. By it's Asst Divisional Manager,
...Disputant

And

Nallamothu Hanumaiah Chowdary, **& Others**
...Opponents

Notice to Opponents 1 to 4

1.Nallamothu Hanumaiah Chowdary S/0 Venkata Subbarao, Aged about 65Years, Occ:Business ,R/O D NO;1-55 Hanumoji palem Inkollu, Ongole, Prakasam Dist. (Opponent-1)

2.Karugunta Venkateswarlu S/0 Kotaiah, Aged About 46 Year, Occ: Kapil agent. R/O:D NO 1-2-133 Gaddalagunta palem Ongole, Prakasam Dist. (Opponent-2)

3.Immidipalli Srinivasulu S/0 Ramanaiah, Aged About 41 Years,Occ: Kapil Chit funds B M, R/O: KAPIL CHIT FUNDS PVT LTD Near Addenki Bustand Ongole, Prakasam Dist. (Opponent-3)

4.T Adiram S/0 Venkateswara Rao, Aged About 43 Years, Occ: C E O KAPIL HOMES Vijayawada .R/0 plot no 201 2nd floor Sri laxmi Kalyan Complex Vinayaka Theatre Road Vijayawada. (Opponent-4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 22-11-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on 22-11-2024 at 10-30 A.M. in person , failing which the matter will be decided in your absence.

(By order of the Honorable Deputy Registrar)

Hearing Date: 22-11-2024
M/S KAPIL CHITS KOSTA PVT LTD,
Rep. Asst Divisional Manager.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: ONGOLE
A.R.C. No.02 /2021

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Chirala Branch, Rep. By it's Asst Divisional Manager,
.....Disputant

AND

Kaki Prabhakar Rao, **& Others**
....Opponents

Notice to Opponents 1 to 6

1.Kaki Prabhakar Rao,S/o Subba Rao aged about 37 years, Occ: Andhra jyothi reporter, R/o: D.NO:43-39A, Vital Nagar, Perala,Chirala, Prakasam Dist. (Opponent-1)

2.Talluri Rosaiah. S/o Rosaiah, aged about 44 years, Occ: SGT MPUP School, Vijaya Nagar Colony, Perala, R/O: D.NO:2-28-15/1,Vital Nagar, Perala, Chirala, Prakasam Dist. (Opponent-2)

3.Yerramsetty Prasad, S/o Pedda Apparao, aged about 55 years, Occ: Sanitory Mastry, Bapatla. R/o: D.NO: 2-1-24, 2 nd Locality, Bapatla, Guntur Dist. (Opponent-3)

4.Talchuri Venkateswara Rao, S/o Tirupathaiah, ageda bout 50 years, Occ: Panchayath Secretary, Chirala Nagar Chirala. R/o: D.NO: 6-10-88/1, 14th Ward Sryngarapuram,Bapatla, Guntur Dist. (Opponent-4)

5.Kanaparthi Sailaja, W/o Chandra Sekhar Reddy, Aged about 45 years, Occ:KGB Vidyalayam, Vodaravu Special Officer, R/o: D.NO: 36-1-17, Emanipalem Street, 15th Ward, Ongole, Prakasam District. (Opponent-5)

6.Pavani Suresh Chandra Murthy, S/o Krishna Murtrhy, aged about 37 years, Occ: Jr Asst, MPDO Office, Chirala, R/o Near Chinna Bose Statue Perala, Chirala,Prakasam(dist) (Opponent-6)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 22-11-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on 22-11-2024 at 10-30 A.M. in person , failing which the matter will be decided in your absence.

(By order of the Honorable Deputy Registrar)

Hearing Date: 22-11-2024
M/S KAPIL CHITS KOSTA PVT LTD,
Rep. Asst Divisional Manager.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE
A.R.C. No. 36 / 2023

Between :-
Kapil Chits (Kosta) Pvt. Ltd.,
Chirala Branch, Rep. By it's Asst Divisional Manager, *.....Disputant*

And

Badugu Ramesh Babu & Others
....Opponents

Notice to Opponents 1 to 6

1. Badugu Ramesh Babu, S/o Bangaraiah, Age about 53 years, Occ : Panchayath Secretary, Vodarevu, Chirala(Md). R/o.D.No: 3-119-1,ILTD colony, Near DSP Office, Kothapet, Vetapalem(Md), Prakasam (Dt). *(Opponent-1)*

2. Jamanlamudi Chaitanya, S/oDevadas, Aged about 31 years, Occ: Junior Assistant, Gram panchayath, Epurupalem, R/o.D.No: Nagulapalapadu, Maddiralapadu, Prakasam (dt). 523 262 *(Opponent-2)*

3.Shaik Imran, S/o Abdul Rouf, Aged about 32 years, Occ:Panchayath Secretary, Chirala(md) R/o.D.No:16-99B, Chinna Bazar, Vetapalem (md), Prakasam (Dt). *(Opponent-3)*

4. Billa Prakash Rao, S/o Ankaiah,Aged about 46 years, Occ:Gr-2, Hindi Pandit, ZPHS Vodarevu, Chirala (Md), R/o. D.No: 8-28-301, Near court, Perala, Chirala, Prakasam (Dt). *(Opponent-4)*

5. Billa Padmavathi, W/o Badugu Sunil Babu, Aged about : 49 years, Occ : Secondary Grade Teacher, Jandrapet, Chirala (Md), R/o:8-28-30/2, Near Court, Perala, Chirala (Md), Prakasam (Dt). *(Opponent-5)*

6. Maguluri Sreenivasa Rao, S/o : Sambaiah, Aged about : 46 Years, Occ: Panchayath Secretary, Chirala(md) R/o: Uppugunduru, Prakasam (Dt)-523186. *(Opponent-6)*

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 22-11-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on 22-11-2024 at 10-30 A.M. in person, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date : 22-11-2024
M/S KAPIL CHITS KOSTA PVT. LTD.
Rep. Asst Divisional Manager.

ప్రజాశక్తి 3
బుధవారం 6 నవంబర్ 2024

'కూటమి' పాలనలో అసలేం జరుగుతోంది.?

(మొదటిపేజీ తరువాయి)

ఏకాభిప్రాయం లేదు. ఎమ్మెల్యేలు తమ ఇష్టానుసారంగా తమకు నచ్చిన అధికారులకు లేఖలు ఇచ్చారు. మంత్రి డోలా వీరాంజనేయస్వామితో సంప్రదింపులు తక్కువగానే జరిగాయి. అందరూ కూర్చొని చర్చించి జాబితాలు తయారుచేయలేదు. ఒక జాబితా మాత్రం ప్రభుత్వానికి చేరింది. అయితే అందులో పది శాతం మంది కూడా జిల్లా నేతలు సూచించిన వారికి అవకాశం రాలేదు. అందరినీ పైనుంచే ఎంపిక చేసి పంపారు. దీంతో ప్రజాప్రతినిధులు తెల్లముఖం వేయాల్సి వచ్చింది. మంత్రులను అడిగారు. అంతా లోకేష్ నిర్ణయమేనన్న చర్చ నడిచింది. ఇచ్చిన లేఖలు బుట్టదాఖలయ్యాయి. పైనుంచి ఎంపిక చేసి పంపారనే గుసగుసలు నడిచాయి. అందరూ మౌనంగా అసంతృప్తిగానే ఉన్నారు. చేసేదేమీ లేకపోవడంతో సర్దుకు పోతున్నారు. పైనుంచి ఎంపిక చేసిన అధికారులు కావడంతో అందరూ తమ ఉద్యోగ ధర్మంతోనే ఉన్నారు. ప్రజాప్రతినిధులపై ప్రత్యేక అభిమానం ఏమీ లేదు. నిబంధనల ప్రకారం పోతున్నారు. నిధులు, ఇతర కారణాలు చెప్పి పనులు చేయడంలేదనే భావన నేతల్లో పెరిగింది. రెవెన్యూ, పోలీసు శాఖ పరంగా ఎమ్మెల్యేల మాట అధికారులు వినడం లేదనే చర్చ కొద్దికాలంగా నడుస్తోంది. ఇదే విషయాన్ని కొందరు ప్రజాప్రతినిధులు ఇన్‌ఛార్జి మంత్రి వద్ద గోడు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఆయన అధికారులకు స్పష్టత ఇచ్చారు. ఎమ్మెల్యేలు చెప్పినట్లు విని పనులు చేయాలని కలెక్టర్, ఎస్పీలకు సూచించారని సమాచారం. డిఆర్‌సీ అనంతరం ఎస్పీతోనూ మంత్రులు భేటీ అయ్యారు. అక్కడా దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. ఏదేమైనా పాలనాపరంగా అవాంతరాలు తొలగలేదు. అధికారులకూ, ప్రజాప్రతినిధులకు మధ్య పాలనా సమన్వయం మెరుగుపడలేదు. పాలకపక్ష ప్రజాప్రతినిధుల మధ్య కూడా ఎక్కడో తెలియని అంతరం కూడా కనిపిస్తోంది.

ఇంటింటి సర్వే నిర్వహించాలి

ప్రజాశక్తి-కొండపి

ఆశా వర్కర్లు తమకు కేటాయించిన గ్రామ పరిధిలో ఇంటింటికి వెళ్లి జ్వరాల కేసులు సర్వే చేయాలని పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి డాక్టర్ పి.అనూషా తెలిపారు. మండల పరిధిలోని పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశావర్కర్లు, హెల్త్ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.అనూషా మాట్లాడుతూ ఆశావర్కర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. జ్వర పీడితులను గుర్తించి వారిని రక్తపూతలు సేకరించి పరీక్షలు చేయాలన్నారు. జిల్లా సబ్‌యూనిట్ అధికారి భాస్కర్‌బాబు మాట్లాడుతూ దోమల కారణంగా వ్యాప్తి చెందే వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెట్లూరు హెల్త్ సూపర్‌వైజర్ కె.లక్ష్మీనరసింహం, అన్నపూర్ణమ్మ, పి.అనిల్‌కుమార్, హెల్త్ సిబ్బంది, స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ చోరీ

ప్రజాశక్తి-టంగుటూరు

గుర్తుతెలియని వ్యక్తులు ఓ ట్రాక్టర్‌ను చోరీ చేశారు.. ఈ ఘటన జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... కామేపల్లి గ్రామానికి చెందిన పత్రిపాటి నరసింహారావు సోమవారం రాత్రి తన ట్రాక్టర్‌ను కొష్టం వద్ద ఉంచి ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం వచ్చే సరికి ట్రాక్టర్ కనిపించలేదు. దీంతో నరసింహారావు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం దొరుకుతోందని వ్యాఖ్యానించారు. తాము పార్టీలు, కులాలకు అతీతంగా పాలన సాగించామని తెలిపారు. ఇప్పుడు పార్టీలు, కులాలు తెరమీదకు వచ్చాయన్నారు. వైసిపి కార్యకర్తలపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమం పెట్టి నాడు తాము ధైర్యంగా ప్రజల్లో తిరిగామని, నేడు టిడిపి నేతలు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. లా అండ్ ఆర్డర్ దెబ్బతిందని, అవసరమైతే హోంమంత్రి బాధ్యతలు తానే తీసుకొని లా అండ్ ఆర్డర్‌ను గాడిలో పెడతానని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చెప్పడం దేనికి సంకేతమో కూటమి నేతలు చెప్పాలని కోరారు. ఉచిత ఇసుక బూటకమని తెలిపారు. ఇసుక మాఫియా చెప్పిన కాడికి ఇసుక కొనే పరిస్థితి ఉందన్నారు. దేశంలో జమిలి ఎన్నికలు వచ్చే సూచనలు ఉన్నాయని, ఇందుకు వైసిపి కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వైసిపి ఒంగోలు పార్లమెంటు ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయనే విషయాన్ని సాక్షాత్తు పవన్ కళ్యాణే ఇటీవల చెప్పిన విషయాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. ఆడపిల్లలు, మహిళల మీద అఘాయిత్యాలకు రాష్ట్రంలో విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యం కూడా కారణమని తెలిపారు. వైసిపి పోరాటాల నుంచి పుట్టిన పార్టీ అని, ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి కార్యకర్తల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొంటామని తెలిపారు. సోషల్ మీడియా కార్యకర్తల మీద కూడా దాడులు పెరిగాయన్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలకు ఎనిమిది నియోజకవర్గాల్లో పార్టీ గెలిచేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-కొండపి

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత దుకాణ దారులపై కఠిన చర్యలు తప్పవని ఎఒ డి.విజయకుమార్ హెచ్చరించారు. మండల పరిధిలోని ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందుల దుకాణదారులు తప్పనిసరిగా ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్‌లో ఎరువులు, పురుగుమందుల నిల్వలు నమోదు చేయాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, పురుగు మందులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎఎ శ్రీకాంత్, దుకాణాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

మా క్లైంట్ అయిన ఎస్.పి.ఎస్. నెల్లూరు జిల్లా, నెల్లూరుటౌన్, ఉప్పరపాలెం, రాఘవ కళ్యాణ మండపం ఎదురు డోర్ నెం.8-1-283 కాపురస్థులు సురభి సుబ్రహ్మణ్యం గారి కుమారుడు సురభి సురేంద్ర గారు ఇచ్చిన సంజాయిసి ప్రకారం యావన్మందికి తెలియ చేయునది ఏమనగా

ప్రకాశం జిల్లా, కనిగిరి స.బ.డి. వెలిగండ్ల మండలం, గోకులం మజరా వెలిగండ్ల గ్రామములోని భూమి పట్టా నెం.487, స.నెం.347/1, య.12.20 సెంట్లు మాక్లయింట్ గారి పూర్వీకుల ద్వారా సంక్రమించబడిన ఆస్తి అయియున్నది. మా క్లయింట్ కనిగిరి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పార్టిషన్ దావా ఓ.ఎస్. నెం.275/2024 దాఖలు చేసియున్నారు. సదరు భూమికి సంబంధించి ఎవరైనను అన్యాక్రాంతం చేసినను, ఏవేని దాక్యు మెంట్లు వ్రాసినను, సృష్టించినను, అలాంటివి చెల్లవని మా క్లైంట్‌కు వర్తించవని ఎవరైనను ఆక్రమించుటకు ప్రయత్నించినను క్రయవిక్రయాలు జరిపిన యెడల అట్టి వారిపై క్రిమినల్ మరియు సివిల్ చర్యలు తీసుకొన బడునని ఖండితముగా తెలియచేయడమైనది.

ఇట్లు
యం.చంద్రబాబు,
BA, B.Ed, LLB,
అడ్వకేట్, కనిగిరి.
ప్రకాశం జిల్లా - 523230

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE

A.R.C. No. 38 / 2023

Between :-
Kapil Chits (Kosta) Pvt. Ltd.,
Ongole-2 Branch, Rep. By it's Asst Divisional Manager, ***.....Disputant***
And
Kanaganti Madhuri & Others
….Opponents

Notice to Opponents 1 to 4

1.Kanaganti Madhuri, D/o Raghava, Aged about 30 years, Occ: Thupan nagar Bapatla, guntur Dist. R/o:D.No:1-140 Manikyanamma nagar, Bapatla, Guntur Dist. ***(Opponent-1)***

2. PArimala Ravi Prasad, S/o: Rajeshwar, Aged about 45 years, Occ: Chit Lien R/o:D.No: 18-5-194, Thatlawada Karimabad, Warngal Dist. ***(Opponent-2)***

3. Vadlamudi Sreevalle, D/o: Tirupataiah, Aged about 34 years, Occ: Accounts officer, R/o:D.No: kapil Chits(kosta)pvt.Ltd Prakasam Regional Office, D.No:25-36-1, Santhapet 1st line, beside Prakasam Bhavan, Ongole. Pin:523001. ***(Opponent-3)***

4. Koduru Mahesh, S/o: Narasimha Rao, Aged about 35 years, Occ : Branch Manager,R/o:D.No: kapil Chits(kosta) Pvt.Ltd. Prakasam Regional Office, D.No:25-36-1,Santhapet 1st line, beside Prakasam Bhavan, Ongole. Pin:523001. ***(Opponent-4)***

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 22-11-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on 22-11-2024 at 10-30 A.M. in person , failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date : 22-11-2024
M/S KAPIL CHITS KOSTA PVT. LTD.
Rep. Asst Divisional Manager.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : కందుకూరు
ఈ.పి.నెం.70/2017 - ఓ.ఎస్.నెం.145/2013

సూరిశెట్టి ప్రభాకర రావు ... డి.హెచ్.ఆర్.
వర్సెస్
భాస్కరుని వెంకట కృష్ణమూర్తి ... జె.డి.ఆర్.

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన శ్రీ సూరిశెట్టి ప్రభాకర రావు తనకు రావలసిన డిక్రీ తాలుకూ బాకీ వసూలు నిమిత్తం సదరు భాస్కరుని వెంకట కృష్ణమూర్తికి సంబంధించిన దిగువ కనపరచిన ఉమ్మడి కుటుంబ ఆస్తి నుండి అతనికి చెందినటువంటి 1/3వ భాగం ఆస్తిని వేలం జరిపించి సదరు వేలం ద్వారా నా క్లయింటు తన బాకీని వసూలు చేయుటకు కోర్టువారు అనుమతించియున్నారు. వేలం **తేది 25-11-2024**గా నిర్ణయించినారు. కావున పాటదారులెవరైనా ఉన్న యెడల అట్టి వారు వేలం **తేదీ: 25.11.2024**గా **ఉదయం 10.30 నిముషములకు** పై కోర్టు నందు జరపబడు వేలం నందు పాల్గొనవలసినదిగా ఇందుమూలంగా తెలియపరచడమైనది.

ఆస్తి వివరములు

పాకలగ్రామ పంచాయితీ, పాకల గ్రామము, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, డోర్ నెం.404, విస్తీర్ణము య0.10 సెంట్లు, స్వభావము: ఆర్.సి.సి. బిల్డింగ్ మరియు ఖాళీ స్థలమునకు **హద్దులు: తూర్పు:** దబ్బుగొట్టు రమణయ్య ఇల్లు, **దక్షిణం:** వడ్లమూడి క్రిష్టయ్య పశువులపాక, **పడమర :** రాజబాట, **ఉత్తరం:** 10 అడుగుల వరసందు, ఈ హద్దులలోని ఉన్నటువంటి ఆర్.సి.సి. బిల్డింగు మరియు ఖాళీ స్థలమునందు జె.డి.ఆర్ కు సంబంధించిన 1/3 వ భాగము మాత్రమే.

// కోర్టు ఉత్తర్వుల మేరకు //

D.H.R. Value : **Rs.2,66,667/-**
Amina Value : **Rs.3,25,000/-**
Market Value : **Rs.4,00,000/-**

తేది: 06-11-2024
స్థలం: కందుకూరు

కొమ్మన మల్లిఖార్జున రావు
డి.హెచ్.ఆర్. అడ్వకేట్
సింగరాయకొండ.

జిల్లా అభివృద్ధికి సమన్వయంతో సమిష్టి కృషి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలోని ఆయా శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

'ఉపాధి' కింద వంద రోజులు పని దినాలు..

జాబ్ కార్డులు ఇచ్చిన వారందరికీ ఉపాధి హామీ కింద వంద రోజులు పని దినాలు కల్పించాలని మంత్రి పార్థసారథి ఆదేశించారు. 2.64 లక్షల మంది కూలీలు, ఉపాధి పనులు చేపట్టడానికి అనేక అవకాశాలు ఉన్నప్పటికీ పనులు చేయకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ఉపాధి పనులు చేయకపోతే జిల్లా అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని అభివృద్ధి పనులకు అనుసంధానించాలని ఆయన సూచించారు. కూలీలకు పనులు లేక ఇబ్బందులు పడుతుంటే ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. అత్యధికంగా నిధులు వచ్చే ఉపాధి హామీపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెరువులు తవ్వకం, రహదారులు, భవనాలు నిర్మించడంతో పాటు ఉద్యాన పంటలు నాటడం వంటి పనులు చేపట్టాలన్నారు. బాపట్లలో ఉద్యాన పంటలకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. అక్రమాలు జరిగిన చోట సమగ్ర విచారణతో చర్యలు తీసుకోవాలన్నారు. పలు ఆరోపణలపై పరిశీలించాలన్నారు. డిఆర్‌డిఏ పరిధిలోని వివో లీడర్లపై ఫిర్యాదులు వస్తున్నాయని విచారణ జరిపించాలన్నారు. పొదుపు మహిళల సొమ్ము కాజేస్తున్న అంశాలపై దృష్టి సారించాలన్నారు. పంట కాల్వల మరమ్మతు పనుల అంచనాలు, మంజూరు జనవరి నాటికి పూర్తి కావాలన్నారు. తక్షణమే టెండర్లు పిలిచి మార్చి నెల ఆఖరికి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జల వనరుల శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ విధానం పూర్తి చేయాలని తక్షణమే అంచనాలు రూపొందించాలన్నారు.

ఎన్‌టిఆర్ హౌసింగ్ కింద గతంలో నిర్మించుకున్న గృహాలకు నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి చెప్పారు. నిధులు ఇవ్వకపోవడంతోనే నిర్మాణాలు నిలిచాయని, సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో 50,415 గృహాలు మంజూరు కాగా, 16,362 గృహాలు నిర్మాణం పూర్తయిందన్నారు. 12,014 నిర్మాణాలు మొదలు కాలేదని, పునాది స్థాయిలో 10,504 గృహాలు ఉండగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. గృహ నిర్మాణాలు వేగంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలలో ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ధాన్యం సేకరణకు అధికారులు సిద్ధం కావాలన్నారు. మిల్లులు గుర్తింపు, గోతాల కొనుగోలు, టెండర్ల ప్రక్రియ, తేమ యంత్రాల కొనుగోలును పూర్తి చేయాలన్నారు. 57 మిల్లులలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమర్థంగా ధాన్యం సేకరణ చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు వాహనాలలో తరలింపులు పారదర్శకంగా ఉండాలన్నారు. 48 గంటలలోనే ధాన్యం కొనుగోలు సొమ్ము రైతులకు చెల్లించాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను సిద్ధంగా ఉంచిందన్నారు.

నైపుణ్య గణనపై శిక్షణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణనపై మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కిల్ సెన్సస్ కోఆర్డినేటర్ హిమాంబి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది గ్రామాల్లోని విద్యార్థుల నైపుణ్యతను సర్వే చేయాలన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 563/2022

కుందూరు రామిరెడ్డి .. వాది
వర్సెస్
ఏరువ శ్రీనివాసరెడ్డి .. ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
ఏరువ శ్రీనివాసరెడ్డి తండ్రి వెంగళరెడ్డి,
కూరగాయల దుకాణం,
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎదురుగా,తర్లుపాడు రోడ్డు,
మార్కాపురం టౌన్ మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 07-11-2024న ఉదయం గం.10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో ఏకపక్షముగా తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

వాయిదా తేదీ: 07-11-2024
స్థలం : గిద్దలూరు

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు.
సెల్ నెం : **9948897433**

ట్రూఅప్ ఛార్జీలు వెంటనే రద్దుచేయాలి

◆ కౌలు రైతు సమస్యలు పరిష్కరించాలి ◆ మద్యం బెల్ట్ షాపులు అరికట్టాలి ◆ సిపిఎం మండలం మహాసభ తీర్మానం

ప్రజాశక్తి - పంగులూరు

అధిక విద్యుత్ భారాలు మోపేందుకు అమలు చేస్తున్న విద్యుత్ ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, ప్రజలపై విద్యుత్ అధిక భారాలు పడకుండా చూడాలని సిపిఎం మండల మహాసభ తీర్మానం చేసింది. కౌలు రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి, 70శాతంగా ఉన్న కౌలు వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చే వ్యవసాయ రాయితీలను కౌలు రైతులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుని కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తున్న మద్యం బెల్ట్ షాపులను నియంత్రించి గ్రామీణ ప్రజలు మద్యం బారిన పడకుండా చూడాలని మహాసభ తీర్మానించింది. సిపిఎం మండల 3వ మహాసభ మంగళవారం కామ్రేడ్ సరికొండ అంజమ్ రాజు, కామ్రేడ్ సారికక్క ఏసోబు నగర్ (రోటరీ భవన్) లో మంగళవారం నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు మానం హరిబాబు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడారు. బిజెపి పాలనలో పేదలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు ఈ పదేళ్లలో విపరీతంగా పెరిగాయని అన్నారు. ధరలు పెంచడం ద్వారా రూ.24లక్షల కోట్ల భారం ప్రజలపై పడిందని చెప్పారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ చెప్పిన మాటలు అమలు జరగలేదని అన్నారు. నిరుద్యోగం పెరిగిందని అన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు దారతత్వం చేసి వ్యవసాయాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. దీని ఫలితంగా దేశంలో రైతుల ఆత్మహత్యలు విరిగిపోయాయని అన్నారు. మతాన్ని ముందుకు తెచ్చి అధికారాన్ని కాపాడుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. ఎన్నికల్లో బిజెపి దూకుడుకు అడ్డుకట్ట వేయటంలో సిపిఎం ప్రధాన పాత్ర పోషించిందని చెప్పారు. అనేక అంశాల్లో జగన్ నియంతృత్వంగా వ్యవహరించడం వల్లే ఎన్నికల్లో వ్యతిరేకత వచ్చి ఓటమి చెందారని అన్నారు. ఈ నాలుగు నెలల పాలనలో చంద్రబాబు నడక కూడా బాగాలేదని చెప్పారు. రాజధానికి రావలసిన హక్కులు సాధించాల్సింది పోయి బిజెపికి సాగిల పడే విధానానికి అలవాటు పడ్డాడని ఆరోపించారు. ఫలితంగా పోలవరం, రైల్వే జోను, రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, రాజధాని నిధులు, ప్రత్యేక హోదా తీసుకురావటంలో విఫలమయ్యాడని అన్నారు. ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగించబోతున్నారని, వీటి ద్వారా ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు పడే అవకాశం ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో కరెంటు చార్జీలు భారం విపరీతంగా పడే అవకాశం ఉందని చెప్పారు. చంద్రబాబుకు, జగన్‌కు ఎలాంటి తేడా లేదని అన్నారు. ఇద్దరిదీ ఒకే విధమైన పాలనని చెప్పారు. సిపిఎం కార్యకర్తలు గ్రామస్థాయిలో సమస్యలు తీసుకొని ఉద్యమాలు నిర్వహించాలని చెప్పారు. ప్రజల పక్షాన పోరాటాలు చేయాలని కోరారు. సిపిఎం సీనియర్ రాష్ట్ర నాయకులు నాగబోయిన రంగారావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో గత పదేళ్ల కాలంలో అనేక ఇబ్బందులు వచ్చాయని అన్నారు. రైతాంగాన్ని కదిలించి పోరాడాలన్నారు. పేదల బాధలు, ఆర్తనాదాలు బయట ప్రపంచానికి తెలియటం లేదని, సోషల్ మీడియాని అడ్డు పెట్టుకొని ప్రధాన పార్టీలు రెండు సమస్యలను బయటకు రాకుండా చేస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో భూములు ఉన్నవాళ్లు వ్యవసాయం చేయటం లేదని అన్నారు. శ్రమకు దూరంగా ఉంటున్నారని చెప్పారు. శ్రమజీవులుగా, కష్టజీవులుగా కౌలు రైతులే వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. కౌలు రైతులకు అండగా సిపిఎం పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అనంతరం సిపిఎం కార్యదర్శి తలపనేని రామారావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రాయిని వినోద్ బాబు, ఎస్ బాబురావు ప్రసంగించారు. మహాసభల ప్రారంభ సూచికగా సిపిఎం జెండాను పంగులూరు సెంటర్లో సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు ఆవిష్కరించారు.

మండల మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

సిపిఎం కార్యదర్శిగా తలపనేని

సిపిఎం మండల కార్యదర్శిగా తలపనేని రామారావును మహాసభలో ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా రాయిని కృష్ణకుమారి, పాలపర్తి ఏలియా, హరిబాబు, పూనపాటి సుబ్బరాజు, నాయపాము ప్రభాకర్ ఎన్నికయ్యారు.

సిపిఎం మండల కార్యదర్శిగా తలపనేని రామారావు

కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎల్ఐసి ఏజెంట్ల ప్రతినిధులు

బీమాపై జిఎస్‌టి రద్దు చేయాలని 11న ధర్నా

ప్రజాశక్తి - అద్దంకి

ఎల్ఐసి ఏజెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11న నెల్లూరు డివిజన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎల్ఐసి ఏఓఐ కరపత్రాన్ని స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్ద డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు ఆర్ రామకోటిరెడ్డి, బ్రాంచి గౌరవాధ్యక్షుడు బి హనుమంతరావు, ఐసిఇయు నాయకులు రవి లక్ష్మీ ప్రసాద్, సిఐటియు నాయకులు తిరుపతిరెడ్డి, టి వెంకటేశులు ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐఆర్డిఏఐని అడ్డం పెట్టుకొని ఎల్ఐసిలో తీసుకుని వస్తున్న హానికర మార్పులను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా డివిజన్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా నవంబర్ 11న నెల్లూరు డివిజన్ కార్యాలయ వద్ద జరిగే ధర్నాలో ఏజెంట్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. హానికరమైన నిబంధనలు వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఇన్సూరెన్స్ పాలసీలపై ఉన్న జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజ్ ఏజెంట్లకు రూ.50లక్షలకు సిఎల్ఐఎలను రూ.ఒక కోటికి పెంచాలని అన్నారు. ఏజెంట్లకు ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. హెల్త్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

మంత్రి పార్థసారథిని సత్కరిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

మంత్రులకు ఎంఎల్ఎ కొండయ్య స్వాగతం

ప్రజాశక్తి - చీరాల

బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి హాజరైన మంత్రులు కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్‌లకు ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఆత్మీయంగా పలకరించారు. అనంతరం జరిగిన జిల్లా స్థాయి సమావేశంకు ఆయన హాజరై వివిధ విషయాలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు.

డిసెంబర్ 14న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి - అద్దంకి

రాజీ మార్గమే రాజమార్గమని, చిన్న చిన్న సమస్యలు ఏర్పడినప్పుడు పెద్దల సహకారంతో పరిష్కరించుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి నాగ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. డిసెంబర్ 14న స్థానిక కోర్టు భవనాల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కక్షిదారులు రాజీ చేయదగిన క్రిమినల్ కేసులతో పాటు సివిల్, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాద కేసులు ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్‌అదాలత్‌లో ఇచ్చే తీర్పు అంతిమ తీర్పని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రహదారులపై గుంత కనపడితే చర్యలు

మంత్రి పార్థసారథి

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రంలో రహదారులపై ఒక్క గుంత కనపడిన ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బలమైన రాజకీయ నాయకత్వం రాష్ట్ర అభివృద్ధికి బంగారు బాటలు వేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యమవుతుందని అన్నారు. చంద్ర బాబును విమర్శించే జగన్మోహన్‌రెడ్డి తల్లిని, చెల్లిని బజారుకీడ్చి కుటుంబానికి వెన్నుపోటు పొడవలేదా అని విమర్శించారు. తమ బంధువులను కేసులు నుండి కాపాడుకునేందుకు రాష్ట్రాన్ని జగన్మోహన్‌రెడ్డి తాకట్టు పెట్టారని విమర్శించారు. చట్టం ఎవడబ్బ సొమ్ము కాదన్నారు. చట్టాన్ని అతిక్రమించే వారు ఎంతటి వారైనా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. త్వరలో వచ్చే నీటి సంఘాలు, సర్పంచులు, ఎంపీటీసీ, ఎమ్మెల్సీ ఎన్నికలకు టిడిపి శ్రేణులు సమన్వయంతో కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల విజయం సాధించాలని అన్నారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత తెలుగుదేశం నాయకత్వం పై ఉందన్నారు. సమావేశానికి సలగల రాజశేఖర్ బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో చీరాల శాసన సభ్యులు కొండయ్య, బాచిన చెంచుగరటయ్య, జనసేన ఇన్‌ఛార్జి నామన శివన్నారాయణ, దయాబాబు, గోలపల శ్రీనివాసరావు, ఏపూరి భూపతిరావు, మాజీ ఎంపిపి మానం విజేత, తోట నారాయణ, ఆంధ్రయ, భీమా లీలా కృష్ణ, తాతాజయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కొలుసు పార్థసారథి

పార్థసారథికి మొక్కను అందజేస్తున్న ఎస్పీ తుషార్ డూడి

మంత్రి పార్థసారథిని కలిసిన ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాకు మొదటిసారిగా వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర గహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ తుషార్‌డూడి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం మంత్రి పార్థసారథి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం సరిహద్దు వద్ద బాపట్ల జిల్లాలోకి మొదటిసారిగా వస్తున్న జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథికి బాపట్ల ఆర్డీఒ పి గ్లోరియా, సమాచార పౌరసంబంధాల శాఖ ఎడి కె సుభాషిని పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

మంత్రికి స్వాగతం పలుకుతున్న ఆర్‌డిఒ పి గ్లోరియా

బాధితుడికి సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - వేమూరు

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును ఎంఎల్ఎ ఆనందబాబు బాధితునికి మంగళవారం అందజేశారు. కొల్లూరు మండలం పోతార్లంక గ్రామానికి చెందిన కామినేని కృష్ణమూర్తి అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన చికిత్స కోసమైన బిల్లును శాసన సభ్యులు ఆనందబాబు సిఎంఆర్ ఎఫ్‌కు సిఫార్సు చేశారు. సిఎం సహాయ నిధి నుండి బాధితుని వైద్య ఖర్చుల కోసం మంజూరైన రూ.87,985 చెక్కును కామినేని కృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

సిఎం సహాయనిధి అందజేస్తున్న ఆనందబాబు

పచ్చాకు ముఠా కూలీల రక్షణకు చర్యలు చేపట్టాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-మద్దిపాడు

పచ్చాకు ముఠా కూలీల రక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టి, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మద్దిపాడులోని వెలుగు కార్యాలయం వద్ద పచ్చాకు (పొగాకు) ముఠా కూలీల సమావేశం కొంగల చిన్న అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ పొగాకు ఎగుమతులు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పదివేల కోట్ల పైగా పన్నుల రూపంలో ఆదాయం వస్తుందన్నారు. దేశంలో వినియోగం ద్వారా అమ్మకం పన్నుల ద్వారా మరో నాలుగు వేల కోట్ల ఆదాయం వస్తుందన్నారు. ఇంత ఆదాయానికి మూల కారకులైన ముఠాకూలీలకు కనీస రక్షణ చట్టాన్ని కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. ముఠా కూలీలు పొగాకు కొట్టుకొని ట్రాక్టర్ మీద తీసుకొచ్చే సందర్భంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన, ప్రమాదాలకు గురైన కుటుంబాలను ఆదుకునేందుకు రైతు దయాదక్షిణ్యాలతోనే సహాయం అందుతుందన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేదని తెలిపారు. డిసెంబర్ నుంచి ఏప్రిల్ వరకూ జరిగే ఈ పనిలో జిల్లాలో లక్ష మంది పైగా కార్మికులు పచ్చకు ముఠాపనిలో నిమగ్నమై ఉంటారన్నారు. బాపట్ల, పలనాడు జిల్లాల నుంచి కూడా ప్రకాశం జిల్లాకు వలస వచ్చి పొగాకు బ్యారెన్ల వద్ద నివాసం ఉంటూ వందలాది మంది కూలీలు పనిచేస్తారన్నారు. వారికి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పొగాకు పంటలో ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా ప్రసిద్ధి గాంచిందన్నారు. ప్రకాశం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో 100 మిలియన్ కేజీలకు పైగా పొగాకు పండుతుందన్నారు. గత మూడేళ్లుగా కొంత ఆదాయ మార్గం పెరుగుతున్నందున రైతులు పెద్ద ఎత్తున ఈ పంట వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. పని చేసే సందర్భాల్లో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ క్రమంలో పచ్చాకు ముఠా కూలీల రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు, ముఠామేస్త్రీలు కొత్తిమీర సీమోను, మేడికొండ నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారులకి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. మండల పరిధిలోని ఎం. నిడమనూరు గ్రామానికి చెందిన కట్టా రామకోటమ్మకు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.67,000 మంజూరయ్యాయి. అందుకు సంబంధించిన చెక్కును మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొడపాటి అంజిబాబు, టిడిపి ఎస్‌సిసెల్ మండల ప్రధాన కార్యదర్శి పిడుగురాళ్ళ సురేష్ బాబు పాల్గొన్నారు.

రైతులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

రైతులు పురుగు మందు రహిత ఆహార ఉత్పత్తులను పండించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. జరుగుమల్లి వ్యవసాయాధికారి కార్యాలయంలో ఆత్మ ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు శిక్షణా కార్యక్రమం బాగా ఉపయోగపడుతున్నారు. అనంతరం శిక్షణ పొందిన రైతులకు సర్టిఫికెట్లు, ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే కషాయాల తయారీకి సంబంధించిన కరదీపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పీడీ ఎం. సుబ్రహ్మణ్యేశ్వరరావు, జిల్లా శిక్షణా కేంద్రం సమన్వయకర్త ఎస్. రామ్మోహన్, జిల్లా వనరుల కేంద్రం ఏడిఎ వి. వెంకట శేషమ్మ, శైలజ, ఏడిఎ జె.వెంకటరావు, శింగరాయకొండ ఏడిఎ ఇ.నిర్మలా కుమారి, ఎఒ డి. యుగంధర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారులు, విఎఎలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రానైట్ గనుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-చీమకుర్తి

22వ గనుల భద్రతా వారోత్సవాలలో భాగంగా వివిధ క్వారీలలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఉదయం నుంచి సాయంత్రం వరకూ తనిఖీలు నిర్వహించారు. ఆయా క్వారీల్లో భద్రత అంశాల వివరాలను నమోదు చేశారు. క్వారీలలో భద్రత కోసం ఏర్పాటు చేసిన సేఫ్టీ మెటీరియల్స్‌ను పరిశీలించారు. కామాక్షి గ్రానైట్ క్వారీలో మేనేజర్లు సిద్ద శ్రీనివాసరావు, ఎ.గిరిబాబు, ఫెరల్ గ్రానైట్ క్వారీలో కంపెనీ అధినేత చలువాది నాగరాజా, మేనేజర్ పరుచూరి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ తనిఖీలు ఈనెల 9 వరకూ నిర్వహించనున్నట్లు భద్రత వారోత్సవాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చలువాది బదరీ నారాయణ, ఆర్‌పి. రవి తెలిపారు.

పోలీస్ స్టేషన్‌లో సిఐ తనిఖీ

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం పోలీస్ స్టేషన్‌ను ఒంగోలు టూటౌన్ సిఐ ఎం.శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. మండలంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు సిసి కెమెరాలు అందజేయాలన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు వల్ల నేరాలను నియంత్రించవచ్చని తెలిపారు. నేరాలు జరిగితే సిసి కెమెరాల ఫుటేజ్ ద్వారా వెంటనే నిందితులను పట్టుకోవచ్చనని తెలిపారు. ఏయే ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేయాలని అంశంపై ముందుగానే సర్వే చేసినట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది చోరీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం ఎస్ఐ వి.సుధాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యా శాఖాధికారి ఎ. కిరణ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని తూర్పు నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విషయం తెలుసుకొని ప్రధానోపాధ్యాయురాలు సుధారాణిని అభినందించారు. ఈ ఏడాది కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 10 వ తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేందుకు అవసరమైన మెళకువలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ ఎస్. సుబ్బారావు, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రటరీ మర్రిబోయిన శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-టంగుటూరు

రైతులకు 25 శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు అందజేస్తున్నట్లు ఎఒ జి. స్వర్ణలత తెలిపారు. శనగ విత్తనాలు కావాల్సి రైతులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. కెఎకె-2 రకం శనగ విత్తనాలు క్వింటా ధర రూ.12,100 కాగా రాయితీ రూ. 3,025 పోనూ రైతు రూ.9,075 చెల్లించాలన్నారు. మండల పరిధిలోని అనంతవరం, వెలగపూడి గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లడుతూ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం, శనగ, వరి, మినుము, జొన్న, ఎండు మిరప, మొక్క జొన్న పంట సాగులో తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది నాయోమి, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఇ .రవికుమార్, అనంతవరం గ్రామ సర్పంచి యు.శ్రీనివాస రాజు , ఉప సర్పంచ్ కె.భాస్కర్ , ఎంపిటిసి కె.కోటేశ్వర రావు, వెలగపూడి గ్రామ మాజీ సర్పంచి కోటపాటి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎం.లింగారావు, వ్యవసాయ విస్తరణాధికారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, మత్స్య శాఖ సహాయకుడు సోమేశ్వరరావు, గోవర్ధన్, నాగేందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొండెపి : మండల పరిధిలోని చినకండ్లగుంట, తాటాకులపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ డి.విజయ కుమార్ మాట్లాడుతూ రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా శనగ విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. రబీ సీజన్‌లో శనగ,పొగాకు, మిర్చి పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా పంట బీమా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ తేజస్విని, గ్రామ వ్యవసాయ సహాయకుడు మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఫైనాన్స్ సంస్థల దోపిడీని అరికట్టాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి- కొత్తపట్నం

మైక్రోఫైనాన్స్ కంపెనీల దోపిడీ నుంచి పేదలను కాపాడేందుకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి కోరారు. సిపిఎం మండల కమిటీ సమావేశంలో పట్టపు ప్రకాశం అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కె.రమాదేవి, పి.కల్పన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ నగదు బదిలీ పథకాలు నిలిచిపోవడంతో కొత్తపట్నం మండలంలో మైక్రోఫైనాన్స్ కంపెనీల కార్యకలాపాలు పెరిగినట్లు తెలిపారు. మైక్రోఫైనాన్స్ కంపెనీల ద్వారా అధిక వడ్డీలకు డబ్బులు తీసుకున్న పేదలు కట్టలేక మరింత పేదరికంలోకి నెట్టబడుతున్నారని తెలిపారు. పేదలకు బ్యాంకుల ద్వారా వ్యక్తిగత పూచికత్తుతో రుణాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.రమాదేవి మాట్లాడుతూ మండల కేంద్రమైన కొత్తపట్నంలో మూడు మద్యం దుకాణాలు పెట్టినట్లు తెలిపారు. వాటి ద్వారా ప్రజలకు అనేక ఇబ్బందులు ఇబ్బందులు వస్తున్నట్లు తెలిపారు. మోటుమాలలో ప్రజలు వ్యతిరేకించడంలో ఆ దుకాణాన్ని కొత్త పట్నంలో ఏర్పాటు చేయడం సరి కాదన్నారు. జిల్లా కమిటీ సభ్యులు పి.కల్పన మాట్లాడుతూ హేచరీలు, చేపల చెరువులు వద్ద పనిచేస్తున్న కార్మికులు, ఆక్వా ప్రాసెసింగ్ కంపెనీలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం , ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సిపిఎం మండల కన్వీనర్ సూరిని సోమిరెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు ఉచిత ఇసుక పథకం అమలు కాకుండా ఇసుకపై తమ పెత్తనాన్ని సాగిస్తూ కోట్లాది రూపాయలు గడిస్తున్నట్లు ఆయన విమర్శించారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇసుక దోపిడీని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 19న సిపిఎం మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల మహాసభ జయప్రదం అయ్యేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భాగ్యలక్ష్మి, పి.చలపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొండారెడ్డి

గ్రానైట్ సమస్యల పరిష్కారానికి కృషి : కందుల

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పాలిషింగ్ యూనిట్ల యాజమానులు

చీమకుర్తి ప్రాంత గ్రానైట్ యజమానుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. రామతీర్థంలోని విటిసి సెంటర్లో గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘాల సంయుక్త సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎర్రగుంట్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ సంత నూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్‌తో కలిసి పాలిషింగ్ యూనిట్ల యజమానుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి, యువత ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. చీమకుర్తి గ్రానైట్ పాలిసింగ్ యజమానుల సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ రమణయ్య మాట్లాడుతూ పాలిసింగ్ యూనిట్ల పరిశ్రమ సంక్షోభం ఎదుర్కొంటుందని ప్రభుత్వం చేయూత అందించాలన్నారు. అనంతరం యూనిట్ల యజమానులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని, శిద్దా సూర్య ప్రకాష్‌రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఏరియా గ్రానైట్ పాలి సింగ్ యజమానుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాట్రగడ్డ రమణయ్య, నూకల సురేంద్ర కుమార్, జిల్లా ప్రతినిధి కందిమళ్ల గంగాధర్‌రావు, ఉపాధ్యక్షుడు అహమ్మద్ బాషా, గౌరవాధ్యక్షుడు జి.నాగయ్య, ఆర్ఎల్.పురం యూనిట్ల సంఘ అధ్యక్షుడు ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, కోకా రామారావు, మలినేని వెంకటేశ్వర్లు, బుధవాడ యూనిట్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు లగడపాటి శ్రీనివాసరావు, భవాని ప్రసాదు, ఏలూరు రోడ్డు యూనిట్ల సంఘం అధ్యక్షుడు నన్నూరి సుబ్బారావు, శ్రీనివాసులు రెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఎస్‌కె.రఫీ, ఎస్‌కె. అప్సాలేహా, చలపతిరావు, ఉదయ్ పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో ఫోన్లో మాట్లాడొద్దు

మాట్లాడుతున్న రేణంగివరం ఎస్ఐ వినోద్ బాబు

ప్రజాశక్తి - పంగులూరు

అపరిచిత వ్యక్తులతో ఫోన్లో మాట్లాడటం, చాటింగ్ చేయడం వంటివి చేయవద్దని, ఇది విద్యార్థులకు ఎంతో నష్టం చేస్తుందని రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు సూచించారు. మండలంలోని కొండ మంజులూరు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఆయన మంగళవారం మాట్లాడారు. ఆన్లైన్ గేమ్స్ ఆడటం ద్వారా వచ్చే పర్య వసానాలు, కలిగే ఇబ్బందులు, ఆర్థిక నష్టాలను వివరించారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే సాధించే అవకాశాలు, విజయాలు పొందే కీర్తి ప్రతిష్టలను ఉదాహరణలతో వివరించారు. బాల, బాలికల్లో స్ఫూర్తి నింపారు. విద్యార్థినీ విద్యార్థులందరికీ లైఫ్ స్కిల్స్ అంశాల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో సెల్ఫోన్ ద్వారా జరిగే చాటింగ్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, ప్రభాకర్, ఇంచార్జి హెచ్ఎం అబ్దుల్ సమద్, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బత్తుల రామకోటిరెడ్డి పాల్గొన్నారు.

నిజాంపట్నం : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ కెకె తిరుపతిరావు సూచించారు. స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాల్లో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, హెల్మెట్ ప్రాధాన్యత, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించారు. ఆన్లైన్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో రోజు రోజుకు సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయని అన్నారు. సైబర్ మోసగాళ్లు విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో నమ్మిస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దని సూచించారు. యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిస కావద్దని అన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం ద్వారా ఆ వ్యక్తి జీవితంపైనే కాకుండా కుటుం బంపైన ప్రభావం ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడప రాదన్నారు. తాగి వాహ నాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై విలు వైన ప్రాణాలు కోల్పోవద్దని అన్నారు. తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష ఉంటుందని అన్నారు. విద్యార్థులం దరూ అవగాహన పెంచుకుని జాగ్రత్తగా ఉండాలని, తమ తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నిజాంపట్నం ఎస్ఐ కెకె తిరుపతిరావు

రోటరీ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ

రోటరీ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పంగులూరు

దాతల సహాయ, సహకారాలను ఉపయోగించుకొని విద్యార్థినిలు చక్కగా చదువుకుని మంచి భవిష్యత్తు పొందాలని రోటరీ క్లబ్ కార్యదర్శి బత్తుల వీరనారాయణ కోరారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వెల్జాన్ ప్రాజెక్టు సౌజన్యంతో ఐదుగురు విద్యార్థినులకు సైకిళ్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు కాలేషావళి, క్లబ్ క్యాంప్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, క్లబ్ సభ్యుడు రాయని రామారావు మాట్లాడారు. మహిళా సాధికారిక ప్రోగ్రాంలో భాగంగా బాలికా విద్యను ప్రోత్సహించేందుకు సైకిళ్లను అందజేస్తున్నట్లు తెలిపారు. పంగులూరు గ్రామానికి చెందిన మేక దివ్యశ్రీ, తన్నీరు అర్చన, జనకవరం గ్రామానికి చెందిన ఏజెండ్ల స్వాతి, చందలూరు గ్రామానికి చెందిన బాచిన జహారిక, కొండ మంజులూరు గ్రామానికి చెందిన బత్తుల మానసకు సైకిళ్ల అందజేశారు. రోటరీ సభ్యులు చిలుకూరి ప్రసాద్ నాయుడు, జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), మాజీ అధ్యక్షులు రాయిని వెంకట సుబ్బారావు, గుర్రం ఆంజనేయులు, బాచిన ఆంజనేయులు, విఆర్ఒ బాపయ్య పాల్గొన్నారు.

చీరాల : రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వెల్జాన్ ప్రాజెక్టు సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక రోటరీ సామజిక భవనం నందు కెజిఎం బాలికోన్నత పాఠశాలలోని ఐదుగురు నిరుపేద విద్యార్థినులకు సైకిళ్ళు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు చందలూరి బాల వెంకటేశ్వరరావు, పోలుదాసు రామకృష్ణ, బిహేమంత్ కుమార్, మువ్వల వెంకట రమణారావు, దోగుపర్తి వెంకట సురేష్, మామిడాల శ్రీనివాసరావు, జివై ప్రసాద్, చీరాల కృష్ణమూర్తి, జె పుల్లయ్యనాయుడు, ఉపాద్యాయులు పి వేంకటేశ్వర బాబు, ఎ సుబ్బయ్య పాల్గొన్నారు.

చీరాలలో సైకిళ్లు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - రేపల్లె

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని రేపల్లె ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. లంకవానిదిబ్బలోని తుఫాన్ షెల్టర్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయి స్తున్నారన్న సమాచారంతో సిఐ ఆర్ దివాకర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. మద్యం అమ్ముతున్న విశ్వనాధపల్లి రాముడుని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 16క్వార్టర్ బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మద్యం బాటిల్లను సీజ్ చేసి రాముడుని అరెస్టు చేసినట్టు తెలిపారు.

భట్టిప్రోలు : మండలంలో ఎక్కడైనా అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ దివాకర్ రెడ్‌రౌత్ హెచ్చరించారు. ఐలవరంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గోలి రామ స్వామి అనే వ్యక్తిని మంగళవారం అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి ఓల్డ్ టైమర్, బ్లూ క్లాసిక్ విస్కీ, 20క్వాటర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా గ్రామాల్లో మంద్యం బాటిళ్ళను విక్రయించటం జరిపితే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పోలీసుల అదుపులో మద్యం విక్రయిస్తున్న వ్యక్తి

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న అనగాని శివప్రసాద్

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని గూడవల్లి గ్రామ శివారు బాడవ పొలాల్లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనులను మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. పలువురు దాతల సహకారంతో నిర్మించిన ఆలయ రాజమార్గాన్ని, మండపాన్ని ఆయన ప్రారంభించారు. నాగుల చవితి పండుగ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతల సహకారంతో అభివృద్ధి పనులు ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, ఎంఆర్‌కె మూర్తి, దివి రాంబాబు, వంగరు శ్రీనివాస చక్రవర్తి, దాతలు గడ్డిపాటి రామ్మోహనరావు, కమ్మెల రామయ్య, గోగినేని వసుధ పాల్గొన్నారు.

వినతి పత్రం డాక్టర్‌కు అందజేస్తున్న 104 సిబ్బంది

104 సిబ్బంది సమస్యలపై వినతి

ప్రజాశక్తి - శింగరాయకొండ

తమ డిమాండ్లు పరిష్కరించాలని 104 రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 సిబ్బంది శింగరాయకొండ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాన్నం వంశీధర్‌కి మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకు 3నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, కుటుంబాలను పోషించటం కష్టంగా ఉందన్నారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించాలని సూచించినట్లు గుర్తు చేశారు. సిబ్బందికి జీవో 7ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పీఎఫ్ తిరిగి చెల్లించాలని, సీనియర్ డ్రైవర్లకు శ్లాబ్ అమలు చెయ్యాలని, డీఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్‌లను కాంట్రాక్టులో పెట్టాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో 104 సంఘం ప్రకాశం జిల్లా కన్వీనర్, పైలట్ ఆడకా శ్రీకాంత్, డీఈఒ గుంతోటి శ్వేతా పాల్గొన్నారు.

భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - రాచర్ల

చెరువు భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని యడవల్లి చెరువు భూమిని ఆక్రమించడానికి యత్నించిన వారికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిభందనలు అతిక్రమించి చెరువును తమ సొంత భూమిలాగా ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. యడవల్లి చెరువు భూమి ఆక్రమణపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష జరిపారు. చెరువును అక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవటానికి సిద్ధమయ్యారు. భూ అక్రమదారు రమణయ్య ఇకపై చెరువు భూఆక్రమణ చేయబోనని, ప్రభుత్వం విధించే చర్యలకు తాను కట్టుబడి ఉంటానని సంజాయిషీ లెటరు రాసి ఇచ్చారు. సంజాయిసీ లెటరును ఆధారం చేసుకొని ఆయనను, ట్రాక్టర్‌ను వదిలిపెట్టారు. చెరువును ఆక్రమించి సాగు చేసుకుంటున్న యడవల్లి, చేర్లోపల్లి గ్రామాలకు సంబంధించిన 15 మంది రైతులకు విఆర్ఎల ద్వారా నోటీసులు పంపించారు. నోటీసులు సంబంధిత రైతులకు ముట్టినట్లు విఆర్ఏలు తెలిపారు. భూ ఆక్రమణ దారులకు నోటీసులు జారీ చేయటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

బోల్తా పడిన ఆటో — గాయపడిన అట్లూరి సుజాత

కూలీలు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా

ప్రజాశక్తి - చీరాల

పొట్టకూటి కోసం కూలి పనులకు వెళుతున్న కూలీలు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదవశాత్తు బోల్తా పడిన సంఘటన మండలంలోని విజయనగర కాలనీ సమీపంలో నూతన జాతీయ రహదారి నిర్మాణం జరుగుతున్న వాద పొలాల వద్ద మంగళవారం జరిగింది. విజయనగర కాలనీ నుండి వ్యవసాయ పనులకు కూలీలతో వెళ్తున్న ఆటో చీరాల, కారంచేడు మధ్య నూతనంగా నిర్మిస్తున్న పిడుగురాళ్ల జాతీయ రహదారిపై ఆటో టైరు ఇసుకలో దిగబడి ప్రమాదవాశాత్తు బోల్తాపడింది. దీంతో పలువురు కూలీలు తీవ్రగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో ఆటోలో సుమారు 10మంది వ్యవసాయ కూలీలు వుండగా వారిలో పేరమ్మ, కాకాని దేవమ్మ, అట్లూరి సుజాత, తెళ్ళ అన్నామణి, తెళ్ళ అరుణ ఐదుగురికి తీవ్రగాయాలైయ్యాయి. ఘటనలో ఆటో డ్రైవర్ సురేష్‌కు గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో అటుగా వెళుతున్న ఓ వ్యక్తి విషయం గమనించి మానవత్వంతో వెంటనే స్పందించి కూలీలపై పడిన ఆటోను లేపటంతో కొంత ప్రమాదం తప్పింది. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్

అధికారుల తీరే మారలేదు

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పటికీ అధికారులు రాజ్యాంగబద్ధంగా పనిచేయడం లేదని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వానికీ సూచనలు చేశారని అన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో హోం శాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించినట్లు తెలిపారు. అయితే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలను తప్పుపడుతూ కూటమి సర్కార్‌లో లుక లుకలు అంటూ మాజీ మత్రి ఆర్‌కె రోజా, అంబటి రాంబాబు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. గత వైసిపి పాలకులు చేసిన అక్రమాలు, అన్యాయాలు, అరాచకాలు వారసత్వంగా వస్తున్నాయని మండిపడ్డారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా రూ.కోట్ల నిధులతో రహదా రులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. జన సైనికులకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ కొండంత అండని చెప్పారు. గురు బ్రహ్మేశ్వరరావు, నాయకులు సురేష్, దేవగిరి శంకర్, మలిశెట్టి సాయి పవన్ కళ్యాణ్, వెంకటరావు, రాజశేఖర్, షేక్ అక్రమ్ పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పి చౌడయ్య అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణమవుతాయన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామమని హెచ్చరించారు.

పంటల బీమా నమోదు చేసుకోవాలి

మాట్లాడుతున్న పర్చూరు ఎడిఎ మోహనరావు

కారంచేడులో రైతులతో మాట్లాడుతున్న రత్నకుమారి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని యనమదల, యద్దనపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో జరిగిన సమావేశంలో పర్చూరు ఎడిఎ మోహనరావు మాట్లాడుతూ శనగలో కనిపించే ప్యూజేరియం విల్ట్ వ్యాధి గురించి వివరించారు. నివారణ చర్యలు వివరించారు. ప్రధాన మంత్రి భీమా యోజన పథకానికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకొని భీమా రుసుం, కామన్ సర్వీస్ సెంటర్ వద్ద చెల్లించాలని కోరారు. అనంతరం పంట పొలాలను పరిశీలిం చారు. విఆర్ఎ వినయ్ దత్త, నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

కారంచేడు : రైతులు వ్యవసాయంలో విత్తన మార్పిడి చేసుకోవాలని డిఆర్సి వ్యవసాయ అధికారి రత్నకుమారి చెప్పారు. మండలంలోని దగ్గుబాడు, స్వర్ణపాలెం గ్రామాల్లో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంతో పాటు గ్రామంలోని రైతు సేవ కేంద్రాల్లో రైతులు శిక్షణలో మాట్లాడారు. శనగ సాగు చేసే రైతులు ముందుగా తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని చెప్పారు. ఎవర్ గోల్డ్ 100 మిల్లీలీటర్లు ఒక ఎకరాకు పిచికారీ చేసుకోవాలని అన్నారు. విల్ట్ రాకుండా ముందస్తు జాగ్రత్తగా ఒకే రకమైన విత్తనం వేయకుండా విత్తన మార్పిడి చేసుకోవాలని చెప్పారు. ఈ రబీ సీజను నుండి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం ద్వారా పంటల భీమా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రబీలో జిల్లాలో శనగ గ్రామం యూనిట్, మిగతా పంటలు మండలం యూనిట్‌గా పరిగణించి భీమా పథకం అమలు చేస్తారన్నారు. పంటల భీమాలో చేరడానికి శనగ రైతులకు డిసెంబర్ 30వరకు, మిగిలిన పంటలకు డిసెంబర్ 15వరకు అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎఒ కె సుధీర్ బాబు, మార్కెట్ యార్డ్ సిబ్బంది నారాయణ, వివిఎ కిషోర్, దుర్గారావు, శారదా పాల్గొన్నారు.

అద్దంకి : వరిలో ఉల్లికోడు నివారణకు చర్యలు చేపట్టాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని పేరాయపాలెం, మోదేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. వరి పంటను పరిశీలించి ఉల్లికోడును గమనించారు. ఉల్లికోడు లక్షణాలు ఉల్లి కాడ వలే పొడవాటి గొట్టంలా మారి బయటకు వస్తుంది. కంకి వేయదు. నివారణ కొరకు నారు మడిలో కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవాలని సూచించారు. పైరు పిలక దశలో కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు పిచికారీ చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు పంటలకు భీమా చేయించుకోవాలని చెప్పారు. ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి మాట్లాడుతూ బిందు, తుంపర సేద్య పరికరాలు రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. కూరగాయలు సాగు చేసిన రైతులకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ కోటేశ్వరరావు, విఎఎ దుర్గారావు, భీమని శ్రీనివాసరావు, పంచాయితీ సెక్రటరీ అనిల్ పాల్గొన్నారు.

రేపల్లె : రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని ఎఒ ఆర్ విజయ్ బాబు అన్నారు. మండలంలోని కారుమూరు, మోర్లవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకుని పర్యావరణ కాలుష్యం తగ్గించుకోవాలని సూచించారు. మానవ ఆరోగ్య విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. సమగ్ర ఎరువులు వాడకం గురించి అవగాహన కల్పించారు. పంట పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో విఎఎ నికేష్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

వరి పరిశీలిస్తున్న అద్దంకి ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ

రైతులతో మాట్లాడుతున్న రేపల్లె ఎఒ విజయబాబు

కొబ్బరి చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొల్లూరు

మృతి చెందిన రాంబాబు (49)

చెరుకుపల్లి మండలం నడింపల్లి గ్రామానికి చెందిన పైనం రాంబాబు (49) కొబ్బరికాయలు కొయ్యడానికి చెట్టు ఎక్కి మోకు జారడంతో చెట్టు పైనుండి పడి మృతి చెందిన సంఘటన కొల్లూరు మండలం తిప్పలకట్ట గ్రామంలో కొబ్బరి తోటలో మంగళవారం జరిగినది. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొల్లూరు ఎస్ఐ ఏడుకొండలు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గుడ్డ సంచులపై అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

ప్లాస్టిక్ సంచులు నివారించాలి

ప్రజాశక్తి - చీరాల

ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా జనపనార, గుడ్డ సంచులను వినియోగించే అటవాటును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మానవతా సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ చైర్మన్ బండారుపల్లి హేమంత్ కుమార్ పేర్కొన్నారు. ఎపి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో మానవత సంస్థ అధ్యక్షులు అంగలకుది టి నాగ వీరభద్రాచారి అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పర్యావరణానికి పాలిథిన్ కవర్లు చేస్తున్న హానిని వివరించారు. అనంతరం జూట్ బ్యాగులు, గుడ్డ సంచులను 100 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి, గీతా సంస్థ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, బత్తుల బ్రహ్మారెడ్డి, వడలి రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదుకు ఆఖరి రోజు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందేందుకు బుధవారం ఆఖరి రోజుని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు మేక శ్రీనివాసరావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో జరగనున్న గుంటూరు, కృష్ణ జిల్లాల పట్టబద్రుల ఎన్నికలకు పట్టబద్ర ఓటర్లు తమ డిగ్రీ ఒరిజినల్ పట్టాతో పాటు ఆధార్ కార్డు, ప్రస్తుత ఓటర్ ఐడి, ఫోటోతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. వేమూరు తహశీల్దారు సుశీల మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు కూడా వారి జిరాక్స్ లపై అటస్టేషన్ చేయించి తిరిగి కార్యాలయంలో అప్పగిస్తే ఓటు నమోదు అవుతుందని అన్నారు. తప్పనిసరిగా పట్టబద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

ప్రజాశక్తి - నిజాంపట్నం

బావాజీపాలెం పంచాయతీ అదవల గ్రామంలో టీడీపీ యువ నాయకులు గాలి రాజు ఆధ్వర్యంలో మంగళవారం నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ పూజలు, అభిషేకం చేశారు. గత ఆరేళ్ల నుంచి అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.

వేటపాలెం : స్థానిక పోలీస్ స్టేషన్ వద్దనున్న మొగిలి బ్రహ్మయ్య దంపతులు భక్తులకు వసతి ఏర్పాట్లు చేశారు. తోటకూర నరసింహారావు ఆధ్యాత్మిక భజన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల

జర్నలిస్టుల సమస్యపై జిల్లా సమీక్ష సమావేశానికి విచ్చేసిన మంత్రి కొలుసు పార్థసారధికి బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, పలువురు జర్నలిస్టులతో కలిసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు పిల్లలకు విద్యా సంస్థల్లో 50శాతం రాయితీ కల్పించడంతోపాటు జర్నలిస్టు హెల్త్ కార్డులు అన్ని జబ్బులకు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి బుర్ర ఆంజనేయులు, బండ్రెడ్డి గోపి, పరిశా వెంకట్, చంటి, విన్నకోట శ్రీనివాసరావు, శ్యామ్, జోగి సువర్ణరాజు, క్రోసూరి లక్ష్మీనారాయణ, బొగ్గవరపు శివ, నాగరాజు, చామర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

యువతకు నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి - చీరాల

స్థానిక వైఎ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో నెల రోజులుగా ఎపిఎస్ఎస్‌డి, ఉన్నతి ఆధ్వర్యంలో చేపట్టిన యునెక్ట్స్ శిక్షణ మంగళవారంతో ముగిసింది. ఆంగ్లభాషపై పట్టు, జీవన నైపుణ్యాలు, నైతిక విలువలు గురించి చక్కగా వివరించారని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మురళి, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్, చేంజ్ మేకర్ కె రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శిక్షణ ద్వారా విద్యార్థులు ఎంతో విలువైన సమాచారం నేర్చుకున్నట్లు తెలిపారు. కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, వాల్యూస్ ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి ప్రణయ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి శ్రీనివాస్, పి శ్రీకాంత్, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ హారిక పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అక్కయ్య చౌదరి అల్లుడు మృతి

రెండు కుటుంబాల్లో విషాదం

ప్రజాశక్తి - కారంచేడు

కారంచేడు సీనియర్ తెలుగుదేశం నాయకులు అక్కయ్య చౌదరి రెండు రోజుల క్రితం మృతి చెందగా ఆయన అల్లుడు సదాశివరావు (50) చిన్నగంజాం టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదంలో మంగళవారం మృతి చెందారు. దీంతో రెండు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. అక్కయ్యచౌదరి అంత్యక్రియలకు హాజరయ్యాడు. ఒకే కుటుంబంలో ఇద్దరు చనిపోవడంతో ఆ కుటుంబాల్లో, వారి గ్రామాల్లో విషాదం నింపింది. నాగులుప్పలపాడు గ్రామానికి చెందిన మాజీ మునుసబు మారెళ్ళ వెంకటేశ్వర్లు కుమారుడు సదాశివరావు బైకుపై స్వగ్రామమైన నాగులుప్పలపాడు నుండి కారంచేడు వెళుచుండగా ఉప్పుగుండూరు, చిన్నగంజాం మధ్య టోల్గేట్ వద్దకు రాగా చీరాల వైపు నుండి ఒంగోలు వెళుతున్న లారీ ఢీకొట్టగా మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న సదాశివరావు అక్కడికక్కడే మరణించినట్లు నాగులుప్పలపాడు పోలీసులు తెలిపారు. మృతి చెందిన సదాశివరావు మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తికి దగ్గర బంధువు. సదాశివరావు అకాల మరణం పట్ల పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయ్ కుమార్ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఫోనులో పరామర్శిం చారు. విషయం తెలిసిన చీరాల ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. మృతునికి భార్య శేషు కుమారి, కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సదాశివరావు

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

ఆంధ్ర కవితా సారథి 'దాశరథి'

ప్రజాశక్తి - బాపట్ల

నిజాం నిరంకుశ పాలనను ఎదురొడ్డి పోరాడిన విప్లవ కవి దాశరథి అని సాహితి భారతీయ అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అన్నారు. దాశరథి 37వ జయంతి సందర్భంగా పట్టణంలోని జమేదారుపేటలోని సాహితీ భారతి కార్యాలయంలో దాశరథి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దాశరథి 600 సినిమాలకు దాదాపు 2వేల పైచిలుకు పాటలు రచించి తెలుగు సంగీత సాహిత్య ప్రియులను అలరించారని అన్నారు. వైద్యులు ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ దాశరథి ఒకవైపు అంగారాన్ని మరోవైపు శృంగారాన్ని వ్యక్తపరచిన ప్రజ్ఞాశాలని కొనియాడారు. చల్లని సముద్ర గర్భం పాటలో ప్రపంచ పరిణామాన్ని, ప్రజల జీవన పోరాటాన్ని చాలా గొప్పగా వ్యక్తీకరించారని అన్నారు. ఆయన సాహిత్యం ద్వారా శాంతియుత సమ సమాజ నిర్మాణాన్ని ఆకాంక్షించారని అన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ దాశరథి విరిసిన వెన్నెలవో, తనివి తీరలేదే, ఈవేళ నాలో ఎందుకో ఆశలు, విన్నవించు కోనా చిన్న కోరికా, రారా కృష్ణయ్య, పాడెద నీ నామమే గోపాలా, మదిలో వీణలు మ్రోగే వంటి మనోహర గీతాలు రచించి తెలుగు సినీ సాహితీ రంగంలో నవరసాలు నింపారని అన్నారు. కార్యక్రమంలో మర్రి మల్యాద్రిరావు, ఎం జాకబ్, క స్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కె కాళిదాసు, పువ్వాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చేలా పనిచేయాలి

- ప్రతి ఇంటి సమాచారం సేకరించాలి
- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రజలు, ప్రభుత్వం మెచ్చేలా కార్పొరేషన్, సచివాలయ సిబ్బంది పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచించారు. ఒంగోలు నగరపాలక సంస్థ, సచివాలయ సిబ్బందితో మంగళవారం స్థానిక బృందావన్ ఫంక్షన్ హాలులో కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జనార్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రానున్న 45 రోజుల్లో ఒంగోలు నగరంలోని ప్రతి ఇంటినీ సర్వే చేయాలని చెప్పారు. ఇంటి యజమాని ఏం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు ఏం చేస్తున్నారు. పిల్లలు ఏం చదువుతున్నారు. వారి ఆర్థిక వనరుల పరిస్థితి ఏంటి..? బాడుగ ఇళ్లా, సొంత ఇళ్లా..? కుటుంబ నిర్వహణకు ఏం చేస్తున్నారు..? అనే విషయాల మీద సమగ్ర సమాచారం సేకరించి ఆన్‌లైన్ చేయాలని చెప్పారు. ప్రతి ఇంటి సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచాలని చెప్పారు. సర్వే కోసం ప్రతి 10 సచివాలయాలకు ఒక సూపర్‌వైజర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాలనలో ప్రక్షాళన మొదలుపెట్టామని, ఈ పాటికే కార్పొరేషన్‌లో ఆర్‌ఐలను మార్చామని, త్వరలో సిబ్బంది సీట్లు కూడా మారుస్తామని తెలిపారు. విధుల్లో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా సహించేది లేదన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల పనుల్లో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రుణ మంజూరులో
ఉదారతతో వ్యవహరించండి

బ్యాంకర్లను కోరిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అల్పాదాయ వర్గాలు, స్వయం సహాయక సంఘాలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ఉదారతతో వ్యవహరించాలని కలెక్టర్ ఎ.తమీమ్అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డిఎల్ఆర్‌సి) సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఎస్‌పి దామోదర్ మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలతో పాటు బ్యాంకర్లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో లీడ్ జిల్లా మేనేజర్ రమేష్, డిఆర్‌డిఎ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు టి. వసుంధర, టి.రవి కుమార్, వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

పెండింగ్ ఫీజులు చెల్లించేలా
తీర్మానం చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో పెండింగ్ ఫీజులు చెల్లించేలా మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ డిమాండ్ చేశారు. ఈనెల 6న జరిగే కూటమి ప్రభుత్వ మంత్రివర్గ సమావేశంలో పెండింగ్ లో వున్న అన్ని రకాల ఫీజులు విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయం నుండి సాయిబాబా గుడి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిహెచ్ వినోద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న మూడువేల కోట్ల రూపాయల ఫీజులను చెల్లించేలా మంత్రివర్గంలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.విజయ్ ఒంగోలు నగర కార్యదర్శి బి.వీరాస్వామి, నాయకులు కార్తీక్, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతల రహిత జిల్లాగా బాపట్ల

- పారిశుధ్య కార్మికులకు పనిముట్లు, ప్రాథమిక వైద్య కిట్ల కోసం నిధులు మంజూరు
- జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు..
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పార్థసారధి

గుంతల రహిత కార్యక్రమంలో భాగంగా భూమి పూజ చేసిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పార్థసారధి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా పార్థసారథి మంగళవారం జిల్లాకు తొలిసారిగా వచ్చారు. జిల్లాలోని పిట్లవానిపాలెం మండలం, యాజలి వద్ద గుంతల రహిత కార్యక్రమానికి మంత్రి పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి కలిసి భూమి పూజ చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కలిసి తేనీరు తాగుతూ వారి సాదకబాధలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యం పనిముట్ల వివరాలపై ఆరా తీశారు. వేతనాల చెల్లింపులు, వారి కుటుంబ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలోని 2,200 మంది పారిశుధ్య కార్మికులకు పనిముట్లు, ప్రాథమిక వైద్య కిట్లు ఇవ్వడానికి రూ.46 లక్షల నిధులు అవసరమని అధికారులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి పార్థసారథి కలెక్టర్‌తో మాట్లాడి తక్షణమే జిల్లా మినరల్ ఫండ్ నుంచి నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పారిశుధ్య కార్మికులు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిని ఘనంగా సత్కరించారు.

గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. నెల రోజుల్లో ప్రయాణికులకు ఇబ్బంది లేని రోడ్లను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. బాపట్ల జిల్లాలో వ్యవసాయం, ఆక్వా రంగాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

రహదారులపై సుఖ ప్రయాణం కోసం ప్రభుత్వం గుంతలు పూడ్చే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలో రూ.3.24 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య, ఆర్అండ్‌బి ఇఇ గీతారాణి, డిపిఓ ప్రభాకర్, ఆర్డీవో పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

పంట కాల్వల
ఆధునికీకరణ పనులు వేగంగా చేపట్టాలి

మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పంట కాల్వల ఆధునికీకరణ పనులు జిల్లాలో వేగంగా చేపట్టాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పంట కాలువలలో నీటి ప్రవాహంపై అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. జిల్లా అభివద్ధి సమీక్షా కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. సమావేశంలో జిల్లా అభివద్ధిపై ప్రజాప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కాల్వల లాకుల వద్ద లస్కర్లను తక్షణమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. నీటి విడుదల సమయంలోనే కాలువల మరమ్మతు పనులు ఎలా చేస్తారని అధికారులను ప్రశ్నించారు. కాల్వల నిర్వహణ, పర్యవేక్షణ లోపంతోనే పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా కొన్ని కాల్వలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో నీటిని నిలిపి వేగంగా పనులు చేసి నీటిని విడుదల చేయాలన్నారు. ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా మారుతున్నాయని, వాటిపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. భావనాసి రిజర్వాయర్ కు నీరందించే ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. కొరిశపాడు ఎత్తిపోతల పథకం పనులు నిలిచిపోవడంపై ఆరా తీశారు. ఈ పథకం నిర్మించి 15 సంవత్సరాలు పూర్తయినప్పటికీ నిరుపయోగంగా ఉందని, గుత్తేదారుగా పనిచేస్తున్న మెగా సంస్థ ద్వారా పనులు తక్షణమే పూర్తి చేయించాలన్నారు. 531 ఎకరాలకు సేకరణకు రూ.82 కోట్ల నిధుల అవసరతపై నివేదిక ఇవ్వాలన్నారు. మార్టూరు, బొమ్మనంపాడు గ్రామాల్లో నీటి సమస్యతో గృహ నిర్మాణాలు పూర్తిగా నిలిచాయన్నారు. నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు బాపట్ల జిల్లాకు 200 ట్రాన్స్ఫార్మర్లు వచ్చాయన్నారు. 88 కోట్లు ఖర్చు అవుతాయని, రెండు నెలలలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పొలాలకు అవసరమైన సోలార్ ప్యానల్ ప్లేట్లు, ట్రాన్స్ఫార్మర్లు, పశువులు, వాహనాలు చోరీకి గురవుతున్నాయన్నారు. దొంగతనాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్పీకి వివరించారు. వాటిపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు.

జిల్లా పురోభివృద్ధికి కృషి: మంత్రి అనగాని

అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే బాపట్ల జిల్లా పురోభివద్ధిలోకి పయనమిస్తోం దని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లలో నకిలీ ధ్రువీకరణ పత్రాలు ఉంటే విచారించి తొలగించాలన్నారు. అక్రమాలు జరగడానికి వీలులేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందించే బాధ్యత అధికారులదేనన్నారు. జల వనరుల శాఖ అధికారులు క్షేత్ర పరిశీలన లేకపోవడంతోనే చివరి భూములకు సాగునీరు అందడం లేదన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపమే సాగునీటి సమస్యలు వస్తున్నాయన్నారు. తదుపరి సమావేశంలో సమగ్ర వివరాలతో హాజరుకావాలని ఆదేశించారు. చివరి భూములకు నీరు సక్రమంగా అందకపోవడం ద్వారా పంటలన్నీ దెబ్బతింటున్నాయని వివరించారు. రైతులు నష్టాల పాలవుతుంటే జల వనరులు, డ్రైనేజీశాఖ అధికారులకు ఇవేమి పట్టడం లేదని అసహనం వ్యక్తం చేశారు.

స్వర్ణాంధ్ర-2047 విజన్ లక్ష్యం

కలెక్టర్ జె వెంకటమురళి

స్వర్ణాంధ్ర-2047 విజన్ బాపట్ల లక్ష్యంతో యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వ్యవసాయ రంగం ద్వారా రానున్న ఐదేళ్లలో రూ.38,165 కోట్లు ఆదాయం లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. పారిశ్రామిక రంగంలో రూ.13,862 కోట్లు ఆదాయం సాధించాలని లక్ష్యం కాగా, సేవా రంగంలో రూ.23,033 కోట్లు ఆదాయం గడించడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. దీపం-2 పథకం కింద ఒక కుటుంబానికి ఏడాదిలో రూ.2,475 ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. జిల్లాలోని 3.53 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి రూ.87.48 కోట్లు ఖర్చు చేస్తుండగా, రానున్న ఐదేళ్లలో రూ.437.40 కోట్లు ఖర్చు చేయనుందన్నారు. ఇటీవల కష్ణానది విపత్తుతో దెబ్బతిన్న గృహాలు, పంటలకు రూ.69 కోట్ల పరిహారం చెల్లించినట్లు వివరించారు. సమగ్ర ప్రణాళికతో జిల్లా అభివద్ధికి అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు.

– నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించాలని శాసనమండలి సభ్యులు టి.మాధవరావు కోరారు. డి ఆర్ సి సమావేశంలో అంశాలను అజెండాలో చేర్చాలని కోరారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

– లస్కర్ల నియామకాలు వేగంగా చేపట్టి సమస్యలను పరిష్కరించాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంత్రిని కోరారు. ఉచిత ఇసుక విధానం ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఉన్న ఇసుక సమస్యలు పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, సిపిఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్ విస్తరణ పనులు వేగంగా చేపట్టాలి

శాసనమండలి సభ్యులు కెఎల్ లక్ష్మణరావు

గుంటూరు ఛానల్ విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని శాసనమండలి సభ్యులు కెఎల్ లక్ష్మణరావు అన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ జరిగితే 25 వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. ఇందుకోసం రూ.143 కోట్ల నిధులు విడుదలైనప్పటికీ పనులు జరగకపోవడంపై ఆరా తీశారు. బాపట్ల వైద్య కళాశాల నిర్మాణం త్వరగా పూర్తిచేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు.

ఉచిత ఇసుక విధానం అమలు కావట్లేదు..

చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య

ఉచిత ఇసుక విధానం సక్రమంగా అమలు కావడం లేదని చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య మంత్రి దష్టికి తెచ్చారు. చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో ఇష్టం వచ్చినట్లు క్షేత్రస్థాయిలో ఇసుక కొందరు అక్రమంగా తవ్వుకొని వెళ్తున్నారని చెప్పారు. అక్రమ తవ్వకాలను అరికట్టాలన్నారు. ఇసుక తవ్వకాలకు ఏ ప్రాంతంలో అనుమతులు ఇచ్చారో స్పష్టంగా తెలపాలని కోరారు. కేడబ్ల్యూడి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలన్నారు. సక్రమంగా నీరందక రైతులు నష్టపోతున్నారని వివరించారు. రైతులను దష్టిలో పెట్టుకొని సాగునీరు అందరికీ సమానంగా విడుదల చేయాలన్నారు.